విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 16 ఫిబ్రవరి 2025   8 పేజీలు

ఇన్ కంటాక్స్ బిల్లు సెలెక్ట్ కమిటీ సభ్యులుగా చిత్తూరు ఎంపీ

విశాలాంధ్ర - చిత్తూరు: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఇటీవల లోకసభలో ప్రవేశపెట్టిన ఇన్కమ్ టాక్స్ బిల్లుపై అధ్యయ నం కోసం లోకసభ స్పీకర్ ఓం బిర్లా 31 మందితో ఏర్పాటు చేసిన ఇన్ కం టాక్స్ బిల్లు సెలెక్ట్ కమిటీ సభ్యులుగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు నియమితులయ్యారు. చిత్తూరు ఎంపీ గతంలో ఐఆర్ఎస్ అధికారిగా విధులు నిర్వహించారు. దీంతో ఆదాయ పన్నుల పరంగా అవగాహన ఉంది. అయితే చిత్తూరు ఎంపీ ఇప్పటికే జాతీయ ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ సభ్యులుగా, జాతీయ ఫార్మా ఎరువుల రసాయనాల స్టాండింగ్ కమిటీ సభ్యులుగా, జాతీయ సోషల్ జస్టిస్ అండ్ ఉమెన్ వెల్ఫేర్ మంత్రిత్వ శాఖలో కన్సల్టేటివ్ కమిటీ సభ్యులుగా కొనసాగుతుండగా తాజాగా ఇన్ కాంటాక్స్ బిల్లు సెలెక్ట్ కమిటీ సభ్యులుగా నియమించబడడం విశేషం.

నిర్మలమ్మ బడ్జెట్....
మోసపూరిత బడ్జెట్

- హిందువుల గురించి మాట్లాడే అర్హత బిజేపికి లేదు
- పేదల బడ్జెట్ కాదు కార్పొరేట్ బడ్జెట్
- వామ పక్ష నేతలు ఆరోపణ

కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రధానంగా కార్పొరేట్ లకు అనుకూలంగా ఉంది తప్పా పేదరిక నిర్మూలన లక్ష్యంగా బడ్జెట్ లేదని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ రామానాయుడు , సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సీపీఐ యం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ హరికృష్ణ , ఆర్పీఐ అధ్యక్షులు పి అంజయ్య తీవ్రంగా విమర్శించారు . వామపక్ష పార్టీల జాతీయ సమితి పిలుపు మేరకు తిరుపతి బైరాగి పట్టెడ లోని సిపిఐ కార్యాలయంలో వామ పక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం వేణు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యా, వైద్యం, తో పాటు వ్యవసాయ రంగానికి తీరని అన్యాయం చేశారని అన్నారు.

- వార్త మెయిన్ పేజీలో

కేంద్ర ప్రభుత్వ పథకాలను

అర్హులకు అందించండి

- ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు బ్యాంకులు సహకరించాలి
- చిత్తూరు ఎంపి దగ్గు మళ్ళ ప్రసాదరావు

విశాలాంధ్ర - చిత్తూరు: కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్ రావు తెలిపారు. శనివారం జిల్లా సచివాల యంలోని సమావేశపు మందిరం నందు చిత్తూరు జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం (దిశ) చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అధ్యక్షతన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపి మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా జిల్లా అభివృద్ధికి కావలసిన నిధుల మంజూరుకు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రతిపాదనలు పంపాలని, ప్రతిపా దనలు క్షుణ్ణంగా, శాస్త్రీయంగా తయారు చేయాల న్నారు. వ్యవసాయ, పశు సంవర్ధక, ఉద్యాన శాఖలు, రోడ్ల నిర్మా ణం, వైద్య రంగాలకు సంబంధించి ప్రతిపాదనలు పంపాలన్నారు. ప్రభుత్వం నుండి అందిన నిధులను సకాలంలో సద్వినియోగం చేసుకుని

2లో

అదిగో చిరుత....

- అలిపిరి నడకదారిలో భక్తులకు గుంపులుగా అనుమతి
- చిరుత సంచారంతో టీటీడీ విజిలెన్స్ ప్రత్యేక జాగ్రత్తలు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలకు నడిచి వెళ్లే భక్తులకు టిటిడి విజిలెన్స్ ప్రత్యేక జాగ్రత్తలను సూచించారు నడకదారి మార్గంలో నిత్యం వేలాదిమంది భక్తులు తిరుమల శ్రీవారి దర్శనానికి వస్తారు తిరుమల తిరుపతి పరిధిలో చిరుతల సంచారంతో భద్రత పరంగా కీలక నిర్ణయాలు తీసుకుంది రెండు రోజుల క్రితం అలిపిరి తిరుమల నడక మార్గంలోని ఏడో మైలు దగ్గర చిరుత సంచారంతో టీటీడీ విజిలెన్స్ విభాగం అప్రమత్తం అయింది చిరుతను పట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తూనే భక్తులను అలర్ట్ చేస్తున్నారు తిరుమల లో చిరుతల కదలికలను గుర్తించారు చిరుతల సంచారంతో టిటిడి విజిలెన్స్ అటవీ శాఖ అధికారులు అప్రమత్తం అయ్యారు నడకదారి మార్గంలో భక్తులు రాకపోకల పైన ఆంక్షలు విధించారు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు అలిపిరి వద్ద నుంచి తిరుమలకు నడక మార్గాన వెళ్లే భక్తులను ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు

2

రాష్ట్ర ప్రభుత్వం తరహాలో
ప్రతి నెల మూడోవ శనివారం

స్వచ్ఛ తిరుమల నిర్వహిస్తాం

- టీటీడీ అదనపు ఈవో
సి హెచ్. వెంకయ్య చౌదరి

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : రాబోయే కాలంలో వ్యర్థాల నిర్వహణలో టీటీడీ దేశం లోని ఇతర దేవాలయాలకు ఆదర్శంగా నిలుస్తుందని టీటీడీ అదనపు ఈవోసి హెచ్ వెంకయ్య చౌదరి తెలియ జేశారు. తిరుమలలోని లడ్డూ కౌంటర్ వద్ద శనివారం టీటీడీ అధి కారులతో కలిసి ఆయన స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత అనేది నాగరిక తకు, సంస్కృతికి ప్రతిబిం బమని, ఎక్కడైతే స్వచ్ఛత బాగుంటుందో అక్కడ పరిపాలన, క్రమ శిక్షణ

2

అదిగో చిరుత

(మొదటి పేజీ తరువాయి) యధావిధిగా అనుమతిస్తున్నారు అనంతరం గుంపులు గుంపులుగా పంపిస్తున్నారు ఒక్కో బృందంలో 70 నుంచి 100 మంది భక్తులు ఉండేలా విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు 12 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులను మధ్యాహ్నం నుంచి అనుమతించడం లేదు రాత్రి 9:30 గంటల తర్వాత అలిపిరి నడక మార్గాన్ని మూసి వేస్తున్నారు గతంలో చిరుత దాడిలో ఓ చిన్నారి ప్రాణం కోల్పోయింది అంతకు ముందు మరో చిన్నారి తీవ్రంగా గాయపడ్డాడు దీంతో చిన్నారుల అనుమతి విషయంలో ప్రత్యేకంగా సూచనలు చేస్తున్నారు రాత్రి సమయంలో నడక మార్గాన్ని పూర్తిగా మూసి వేస్తున్నారు ఇప్పటికే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కెమెరాల ద్వారా చిరుతల కదలికలను ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నారు ఇదే సమయంలో అటవీ శాఖ సిబ్బంది చిరుతల కదలికల ఆధారంగా పట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు ముందుగా భక్తులకు ఎలాంటి సమస్య రాకుండా అవసరమైన చర్యల పైన ఫోకస్ చేశారు.

అర్హులకు అందించండి

(మొదటి పేజీ తరువాయి) జిల్లా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎంఎస్ఎంఈ ద్వారా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు బ్యాంకుల ద్వారా రుణాల మంజూరుకు చర్యలు చేపట్టాలని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల పెంపు పై అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు. జిల్లాలో అవసరాల మేరకు నిధులు రాబట్టడానికి జిల్లా యంత్రాంగం ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధి హామీ పథకం కింద మంజూరు చేసే పథకాల ద్వారా దారిద్ర్య రేఖకు దిగువనున్న వారు అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలలో రిజర్వేషన్ మేరకు అర్హుల ఎంపిక పక్కాగా చేయాలని తెలిపారు. ఇప్పటికే ఎస్సి, ఎస్టి హ్యాబిటేషన్ లలో అమలవుతున్న అభివృద్ధి పథకాలను వేగవంతంగా నిర్ణీత గడువులోపు పూర్తి చేసేలా సంబంధిత అధికారులు పని చేయాలన్నారు. జల్ జీవన్ మిషన్ అమలు పై సమీక్షించి రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని గ్రామాలలో నీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను ఆదేశించారు. నేషనల్ హెల్త్ మిషన్ కింద కేంద్ర ప్రభుత్వం అందించే నిధులను సకాలంలో సద్వినియోగం చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా దాదాపు 65 పథకాలు అమలవుతున్నాయని, ఈ పథకాల ద్వారా లబ్ధి పొందేలా అందరూ కలసి పని చేయాలని తెలిపారు. ప్రధాన మంత్రి భారతీయ జన ఔషది పథకం ద్వారా సరసమైన ధరలకు నాణ్యమైన మందులను అందుబాటులో ఉండేలా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే కాన్సర్ స్క్రీనింగ్ ప్రక్రియను వేగవంతంగా చేపడుతున్నామని తద్వారా కాన్సర్ వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలు అందించుటకు కృషి చేయాలన్నారు. విద్యాశాఖకు సంబంధించి మెరుగైన విద్యను విద్యార్థులకు అందించేలా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ నరేగా ద్వారా 90 లక్షల పని దినాలు లక్ష్యంగా పెట్టుకుని 75 లక్షల పని దినాలు కల్పించడం జరిగిందని, మెటీరియల్ కాంపొనెంట్ కింద రూ.150 కోట్లు మంజూరు చేశామని, ఇందులో రోడ్డు నిర్మాణాలకు సంబంధించి 1600 పనులకు గానూ రూ.100 కోట్లు ఖర్చు పెడుతున్నామన్నారు. పుంగనూరు నియోజకవర్గానికి సంబంధించి చెరువుల నిర్మాణం, పైప్ లైన్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో రెండు ఎస్సి అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, ఈ నియోజకవర్గాలలో సిసి రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్ శాఖను ఆదేశించామని తెలిపారు. రానున్న 10 రోజులలో ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుని రోడ్డు నిర్మాణానికి సంబంధించి అంచనాలు తయారు చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయరంగ అభివృద్ధికి రాష్ట్రీయ కృషి విజ్ఞాన్ యోజన, ఎం ఐ డి ఎస్, మైక్రో ఇరిగేషన్ ద్వారా చేయూత అందిస్తున్నామన్నారు. మ్యాంగో బోర్డు, కుప్పంలో కేంద్రీయ విద్యాలయం సెంటర్ ఫర్ సెరికల్చర్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వానికి డిపిఆర్ లు పంపడం జరిగిందన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ కింద రూ.3.50 కోట్ల నిధులు రావడం జరిగిందని, ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎంపి ల్యాడ్స్ కింద రూ.5 కోట్లు మంజూరు కాగా, 60 శాతం పనులు పూర్తి చేశామని, బిల్లులు చెల్లింపు జరుగుతున్నదన్నారు. జిల్లాకు సంబంధించి సిసి రోడ్లు, కాంపౌండ్ వాల్స్, ఓవర్ హెడ్ ట్యాంక్స్ నిర్మాణాలు, తాగునీటి సౌకర్యాల పనుల ప్రగతి పై ప్రతి నెలా సమీక్షించడం జరుగుతున్నదన్నారు. ఎస్.సి, బి.సి కార్పొరేషన్ ల ద్వారా ప్రభుత్వం సబ్సిడీ పై ఋణ సౌకర్యం కల్పిస్తున్నదని, బి.సి కార్పొరేషన్ ద్వారా రూ.30 కోట్లు, ఎస్.సి కార్పొరేషన్ల ద్వారా రూ.15కోట్లు సబ్సిడీ రూపంలో ప్రభుత్వం అందిస్తున్నదని, బి.సి కార్పొరేషన్ ద్వారా రుణాల మంజూరుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నదని, ఎస్.సి కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరుకు త్వరలో ఆన్ లైన్ పోర్టల్ ప్రారంభం కానున్నదన్నారు. నరేగా నిధుల ద్వారా క్రీడాభివృద్ధికి సంబంధించి ప్రతి పాఠశాలలో ఫుట్ బాల్, వాలీ బాల్ కోర్టులు, పాఠశాల మౌలిక వసతుల ఏర్పాటు, శ్మశానాలలో వసతులు ఏర్పాటు, సిసి రోడ్ల నిర్మాణానికి, అంగన్వాడీ భవనం, మరుగుదొడ్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ సమావేశంలో భాగంగా ఎంపి ల్యాడ్స్ నిధుల వినియోగం, నరేగా, ఉద్యాన శాఖ, పరిశ్రమల శాఖ, వివిధ కార్పొరేషన్ ఋణాలు, విద్య, వైద్య, ఆహార భద్రత, ఇతర సంబంధిత శాఖల పై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశమునకు వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛ తిరుమల నిర్వహిస్తాం

(మొదటి పేజీ తరువాయి) బాగున్నట్లు అనే నానుడి ఉందన్నారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛ తిరుమల కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. తిరుమలలో స్వచ్ఛత కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. తిరుమలలో 24 గంటల పాటు 1200 మంది సిబ్బంది నిరంతరంగా పరిశుభ్రత కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. టీటీడీ ఆరోగ్య విభాగం ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యాన్ని పర్యవేక్షిస్తోందన్నారు. తిరుమలలో గత ఏడు నెలలుగా వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు. తిరుమల డంపింగ్ యార్డులో పేరుకుపోయిన 2 లక్షల టన్నుల చెత్తను ఎరువుగా మార్చినట్లు తెలిపారు. మరో 40వేల మెట్రిక్ టన్నుల లెగసీ వ్యర్థాలను రాబోయే రెండు నెలల్లో పూర్తిస్థాయిలో తొలగిస్తామన్నారు.తిరుమలలో రోజుకు 78 మెట్రిక్ టన్నుల తడి, పొడి చెత్త ప్రోగవుతోందన్నారు. తిరుమలలో ఏర్పాటు చేస్తున్న ఐఓసీఎల్ ప్లాంట్ ద్వారా జూన్ నెల నుంచి 45 మెట్రిక్ టన్నుల తడి చెత్తతో 1.5 మెట్రిక్ టన్నుల గ్యాస్ ఉత్పత్తి చేసి తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో వినియోగించుకోనున్నట్లు వెల్లడించారు. తిరుమలలో రథ సప్తమి రోజున భక్తుల నుండి సేకరించిన అభిప్రాయాల్లో పారిశుద్ధ్యంపై 97శాతం మంది భక్తులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. భారీగా వ్యర్థాలు ప్రోగైనప్పటికీ మరు క్షణంలోనే చెత్తను తొలగించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నట్లు తెలియజేశారు. స్వచ్ఛ తిరుమల కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలని, భక్తులందరూ టీటీడీ సూచనలను పాటించి క్రమశిక్షణతో చెత్తను వేరు చేసి సూచించిన చెత్త కుండీలలో వేస్తే పారిశుద్ధ్య సిబ్బందికి పని చేయడం సులువవుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో లోకనాథం, ఈఈ-1 సుబ్రమణ్యం, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, యూనిట్ ఆఫీసర్ త్యాగరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తుడా బి.పి.ఎస్., ఎల్.ఆర్.ఎస్.కు విశేష స్పందన

- తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య

విశాలాంధ్ర- తిరుపతి: తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన బిపిఎస్, ఎల్ఆర్ఎస్ మేళాకు విశేష స్పందన లభించిందని తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య తెలిపారు. శనివారం సాయంత్రం తుడా కార్యాలయంలో ఈ మేళాకు సంబంధించి అధికారులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తుడా లో నిర్వహించిన మేళాలో 2020 వ సంవత్సరం ఎల్.ఆర్.ఎస్. కి సంబంధించి 3363 దరఖాస్తులు పెండింగ్ ఉండగా 2394 దరఖాస్తులు క్లియర్ చేశామని అన్నారు. 432 దరఖాస్తులకు సరైన పత్రాలు, డ్రాయింగ్ ఇవ్వనందు వలన షార్ట్ ఫాల్ పెట్టమని అన్నారు. 2019 వ సంవత్సరం బీపీఎస్ కింద 51 దరఖాస్తులు ఉండగా 10 అనుమతులు ఇచ్చామని, పత్రాలు, డ్రాయింగ్ సక్రమంగా లేని 29 దరఖాస్తులు షార్ట్ ఫాల్ పెట్టామని తెలిపారు. పేమెంట్ పెండింగ్, షార్ట్ ఫాల్ ఉన్నవి పరిష్కరించేందుకు ఇంటింటి వెళ్ళి ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. అంత వరకు వెయిట్ చేయకుండా తుడా కార్యాలయంలో వచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. మార్చి నెలాఖరు లోపు మీ దరఖాస్తులు పరిష్కరించు కోవచ్చని తెలిపారు. ఈ మూడు రోజులపాటు నిర్వహించిన మేళాలో సుమారు వందమంది నేరుగా వచ్చి దరఖాస్తులు పరిష్కరించు కొన్నారని తెలిపారు. ఈ సమావేశంలో సి.పీ.ఓ. దేవికుమారి, తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశ వేడుకల్లో నేదురుమల్లి

విశాలాంధ్ర - తిరుపతి : వెంకటగిరి కి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పి సతీష్ కుమార్ రెడ్డి స్థానిక త్రిభుని స్టైల్ స్టోన్ ఎన్క్లేవ్ నందుశనివారం నూతన గృహ ప్రవేశ వేడుక నిర్వహించారు. నూతన గృహప్రవేశా కార్యక్రమానికి వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి విచ్చేసిన సందర్భంగా వారిని సతీష్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతించారు. అనంతరం రామ్ కుమార్ రెడ్డి గారు సతీష్ కుమార్ రెడ్డికి మరియు వారి కుటుంబ సభ్యులకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ప్రజాదర్బాల్లో పలు సమస్యలపై అర్జీలు తీసుకున్న కురుగొండ్ల

విశాలాంధ్ర -తిరుపతి : వెంకటగిరి పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు వెంకటగిరి మండలంలోని గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్న వెంకటగిరి శాసనసభ్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు తీర్చుకునేందుకు ఈ ప్రజా దర్బార్ ఉపయోగపడుతుందని మంచి పాలన అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూపొందిం చాలని అధికారుల సమక్షంలో ఆ సమస్యలకు శాశ్వతమైన పరిష్కారం అందించాలి అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో వెంకటగిరి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు, తమ్మిరెడ్డి తనూజ రెడ్డి వెంకటగిరి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు, చంద్రమౌళి రెడ్డి ఎంపీడీవో, కోటేశ్వరరావు ఎమ్మార్వో, పోకూరి రాంబాబు అన్ని శాఖల అధికారులు, పాల్గొనడం జరిగింది.

తిరుపతిలో వజ్ర్ జ్యువెలరీస్ ఎగ్జిబిషన్ అండ్ సేల్స్‌ను ప్రారంభించిన డాక్టర్ శిరీష

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి లో వజ్ర్ జ్యువెలరీస్ ఎగ్జిబిషన్ అండ్ సేల్స్ ను శనివారం తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష ఘనంగా ప్రారంభించారు.ఎంపిక చేసిన ఆభరణాల పై మేకింగ్ చార్జీలు, వేస్టేజ్ పై యాభై శాతం తగ్గింపు ఇస్తున్నారు.తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా వున్న ఫార్చ్యూన్ కెన్సెస్ లో వజ్ర్ జ్యువెలరీ ఎగ్జిబిషన్ అండ్ సేల్స్ ను నగర మేయర్ డాక్టర్ శిరీష శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో మోడల్స్ కలిగిన ఆభరణాలు ఈ ఎగ్జిబిషన్ లో వున్నాయని అన్నారు. మహిళలు తప్పకుండా విచేయాలని కోరారు. ఎగ్జిబిషన్ అండ్ సేల్స్ రెండు కలవని అన్నారు. నగర మేయర్ డాక్టర్ శిరీష ఎంపిక చేసిన ఆభరణాల పై మేకింగ్ చార్జీలు, వేస్టేజ్ పై యాభై శాతం తగ్గింపు ఇస్తున్నామనీ బిజినెస్ హెడ్ మైథిలి, మేనేజర్ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమం లో నగర వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఫిబ్రవరి 17న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

విశాలాంధ్ర - చంద్రగిరి: శ్రీనివాసమంగాపురం లో వెలసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఫిబ్రవరి 17న అంకురార్పణ జరుగనుంది. ఆలయంలో ఫిబ్రవరి 18 నుండి 26వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఫిబ్రవరి 18న ధ్వజారోహణం: శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలకు ఫిబ్రవరి 18న ఉదయం 8.15 నుండి 8.40 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణం జరుగనుంది. అంతకుముందు తిరుచ్చి ఉత్సవం నిర్వహిస్తారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు పెద్దశేష వాహనసేవ జరుగనుంది. బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఉదయం 8 గం.ల నుండి 9 గం.ల వరకు, రాత్రి 7 - 8 గం.ల వరకు స్వామివారు వాహన సేవలపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు టి టి డి అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

కార్యాలయాన్ని అభివృద్ధి చేయడం నేరమా..?

-ప్రజా దనాన్ని వృధా ఎక్కడవుతుంది : మరుగు దొడ్లు మర్మత్తులు చేయడం నేరమా..?

విశాలాంధ్ర - కార్వేటినగరం: మండల అభివృద్ధి ఎంపీడీవో) కార్యాల యాన్ని అభివృద్ధి చేయడం నేరమా అని కార్వేటినగరం ఎంపీడీవొ చంద్రమౌళి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండల అభివృద్ధి కార్యాలయంలో కొన్ని మౌళిక వసతులు దుస్థితికి చేరుకోవడంతో గత నెల క్రితం ఎంపీడీవొ కార్యాలయంలో నిర్వహి ంచిన సమావేశంలో మండల అభివృద్ధి కార్యాలయంలో దుస్థుతికి చేరుకున్న కొన్ని మౌళిక వసతుల అభివృద్ధి కోసం తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మరుగుదొడ్ల మర్మత్తులు, భవనానికి పెయింటింగ్ వంటి పనులు చేపడుతున్నట్లు ఎంపీడీవొ పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనులు మండల పరిధిలోని 22 పంచాయ తీల నుంచి సర్పంచ్లు, ఎంపీటీసీలు, లబ్దిదారులు అత్యధికంగా మహి ళలు రావడం జరుగుతుందని, వారి సౌకర్యార్థం నిధులు వెచ్చించి పునర్నిమాణాలు చేపట్టడం జరుతున్నాయని చెప్పారు. అయితే కొందరు ప్రజా ధనాన్ని వృదా చేస్తున్నారని ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. ప్రజాదనం ఎక్కడ వృదా అయిందో. నిరూపించా లన్నా రు.ప్రజల కోసం మరుగుదొడ్లు నిర్మాణం చేయడం. మర్మత్తులు చేయిం చడం నేరమా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని విషప్రచారాలు చేసినా అభివృద్ధి పనులు ఆగదని ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

వైభవంగా వరల్డ్ అచీవర్స్ కాన్వకేషన్

విశాలాంధ్ర -తిరుపతి : 2025 వరల్డ్ అచీవర్స్ కాన్వకేషన్ ఘనంగా నిర్వహించారు. వివిధ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికీ పట్టాలు పంపిణీ చేశారు. తిరుపతి కౌటిల్య ఇన్స్టిట్యూషన్ లో ఫెన్సింగ్ గేమ్ జాతీయ స్థాయి పోటీలలో 7వ సారి ప్రతిభ కనబరిచి స్పోర్ట్స్ కోటాలో సీటు సాధించి అపోలో మెడికల్ కాలేజీలో రెండో సంవత్సరం చదువుతున్న కలకట నితిన్ ను ఈ అత్యున్నత పురస్కారం అందుకున్నారు. ప్రాంతీయ, రాష్ట్ర, జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలలో పలు అవార్డులు సాధించడం జరిగింది. తిరుపతిలో నిర్వహించిన వరల్డ్ అచ్చివర్స్ కన్వకేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన తుడా సెక్రటరీ డా. జి. వెంకట నారాయణ మాట్లాడుతూ యువత ప్రపంచ విజేతలుగా నిలవాలని ఆకాక్షించారు. ప్రతిభ కలిగిన యువతను ప్రోత్సహించే 'వే ఫౌండేషన్' సంస్థ ఎపుడు ముందు ఉంటుందన్నారు. విశిష్ట అతిధిగా హాజరైన బ్యాంక్ అఫ్ బరోడా చీఫ్ మేనేజర్ మాట్లాడుతూ పట్టుదల, కార్యశుద్ధి ఉంటే ప్రపంచ విజేతలు కాగలని చెప్పారు. అకాడమీ తరపున 10 మందికి వరల్డ్ అచీవర్స్ కాన్వకేషన్ ను అందించారు. కలకట నితిన్ కృష్ణ ఫెన్సింగ్ క్రీడలో పట్టను అతిథులు అందజేశారు.కార్యక్రమం లో రైల్వే సర్కిల్ ఇన్స్పెక్టర్ మధుసూదన్, డా విజయ కుమార్, డా. శ్రీరాములు, వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పైడి అంకయ్య, బాషా పాల్గొన్నారు.

కాలుష్య రహిత సమాజం కోసం కృషి చేద్దాం

విశాలాంధ్ర - గూడూరు : కాలుష్య రహిత సమాజం కోసం విద్యార్థి దశ నుండే కృషి చేయాలనీ సీఎస్ఐఆర్ ఫ్రమ్ గవర్నమెంట్ ఆఫ్ఇండియా కె. వి. తులసి రామ్ పేర్కొన్నారు. శనివారం గూడూరు పట్టణంలోని శ్రీ గాయత్రీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు కాలుష్య రహిత సమాజం కోసం ,భావి భవిష్యత్తు తరాల కోసం ఎలాంటి ఆలోచనలు చెయ్యాలి, గ్రీన్ వేహికల్స్ ఆవస్యకత , ఎలక్ట్రిక్ వేహికల్స్ వాడకం ఎలక్ట్రిక్ సేఫ్టీమిజర్స్ గురించి పీపీటీ ప్రెజెంటేషన్ ద్వార విద్యార్థులు కి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు శిరీష, శ్రీహరి, రఫీ, మస్తాన్బీ , నజీరా , సుప్రియ, ఝాన్సీ, ధన శ్రీ, సమ్రిన్ , విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రే ధ్యేయం

విశాలాంధ్ర- చంద్రగిరి: స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ స్వర్ణాంధ్రే ధ్యేయంగా తెలుగు దేశం పార్టీ అధిష్టానం పిలుపుతో చంద్రగిరి మండలం పిచ్చినాయుడు పల్లి పంచాయతీ నందు చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు పులివర్తి నాని ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ స్వర్ణాంధ్ర విజన్ 2047 ఆంధ్ర ప్రదేశ్ కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్ర మం నిర్వహించారు. గ్రామస్తులు తో కలిసి టిడిపి పార్టీ నాయ కులు పరిసరాలను శుభ్రంచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదే శం పార్టీ మండల కోశాధికారి కె. హరి, రాజేష్, మాట్లాడుతూ మన పరిసరాల పరిశుభ్రత మన ముఖ్య కర్తవ్యం పరిశుభ్రత ద్వారానే మంచి ఆరోగ్యం ఆహ్లాదకరమైన వాతావరణం సాధ్యమవు తుంది అని తెలిపారు. భావితరాలకు మనం ఇచ్చే నిజమైన ఆస్తి, పరిశుభ్రమైన వాతావరణం ఒకటేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సచివాలయం సిబ్బంది సంఘమిత్ర స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పారిశుద్యపనులపై స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర-వెదురుకుప్పం: స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం లో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు మండల విస్తరణ అధికారి పురుషోత్తం అన్నారు.శనివారం పచ్చికాపల్లం గ్రామ పంచాయతీ లోని చెత్తసేకరణ కేంద్రం ను శుభ్రం చేయడం,చదును చేయడం జరిగిందన్నారు,ప్రధాన రహదారికి అంతర్గత రహదారులకు ఇరువైపులా ఉన్న చెత్త కుప్పలను, పేడ దిబ్బలను తొలగించడం జరిగిందని చెప్పారు .ఇందులోభాగంగా మాంబేడు పంచాయతీ లో జెడ్పిటీసీ సభ్యులు సుకుమార్, సర్పంచ్ కవిత చెట్లు నాటారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు, కార్యదర్సులు పాల్గొన్నారు.

రైతులు విశిష్ట డిజిటల్ గుర్తింపు కార్డులు పొందండి

-జిల్లా వ్యవసాయశాఖ అధికారి ప్రసాద్ రావు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల కోసం రైతులు విశిష్ట డిజిటల్ గుర్తింపు కార్డులు పొందాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ప్రసాద్ రావు చెప్పారు. శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరిలో జరుగుతున్న రైతు విశిష్ట డిజిటల్ గుర్తింపు కార్డుల నమోదు ప్రక్రియను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రావు మాట్లాడుతూ... ప్రతి రైతు విశిష్ట డిజిటల్ గుర్తింపు కార్డు నమోదు చేసుకోవాలన్నారు. ఇందుకోసం రైతు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ లింక్ అయిన ఫోన్ నెంబర్ తీసుకుని రైతు సేవ కేంద్రంలో సంప్రదించాలన్నారు. రైతు విశిష్ట గుర్తింపు కార్డు ద్వారా వివిధ ప్రభుత్వ పథకాలు, సబ్సిడీ, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ ఇతర వ్యవసాయ సంబంధిత పథకాలు పొందటానికి వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ రెడ్డి, శ్రీకాళహస్తి వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, ఏవో సూర్యప్రకాష్ రెడ్డి, వీఏఏ పావని, రైతులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రగతి సంస్థ తిరుపతి జిల్లా ప్రాజెక్టు కో-ఆర్డినేటరు రాజారెడ్డి విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పట్టణం తెలుగుగంగ కాలనీలో గల సరస్వతీబాయి పురపాలక పాఠశాలలో శనివారం అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భీ పడాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి రాజారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ... సమాజంలో పెరుగుతున్న బాల్యవివాహాలను అరి కట్టడంలో అంగన్ వాడీ సిబ్బంది చేస్తున్న కృషి మరువలేనిద న్నారు. బాల్యాన్ని కాపాడే బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాబోయే మహాశివరాత్రికి శ్రీకాళహస్తిలో దేవుడి పెళ్లిని పురస్కరించుకుని చాలామంది పెళ్లిళ్లు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ సమయంలో బాల్య వివాహాలు జరగకుండా అందరం బాధ్యతగా వ్యవహరించాలన్నారు. బాలికల బాల్యాన్ని కాపాడాలని రాజారెడ్డి కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజరు మంజుల, తొట్టంబేడు, శ్రీకాళహస్తి క్లస్టర్ కు సంబంధించిన అంగన్ వాడీ కార్యకర్తలు, కమ్యూనిటీ సోషల్ వర్కర్ మధు కుమార్, మల్లికార్జున, లత పాల్గొన్నారు.

నాన్న ఆశయాలు తూచా తప్పకుండా అమలు చేస్తా

విశాలాంధ్ర - పుత్తూరు :పుత్తూరు నియోజకవర్గ ఏడు మండలాలు నగిరి నియోజకవర్గ ఐదు మండలాలుగా ఉన్న రెండు నియోజకవర్గ నాన్న గాలి ముద్దుకృష్ణ నాయుడు అభిమానులు ఆలోచనలతో రాజకీయాల కు వస్తున్నానని ఇందులో సొంత ప్రయోజనాలు ఏమి లేదని ప్రజల సమస్యలు పరిష్కరించడానికి రాజకీయాలే వేదికగా నాన్న ఆశయాలే లక్ష్యంగా వైకాపాలో చేరి నాన్న అభిమానులకు ప్రజలకు వారికి ఎదురయ్యాయి అనేక సమస్యలు పరిష్కారానికి వైకాపా రాజకీయ వేదికగా భవిష్యత్తులో గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వైకాపా నాయకులు కార్యకర్తలు వైకాపా అభిమానులు సహాయ సహకారంతో ప్రజలకి సేవ చేయాలని ఉద్దేశంతో వైకాపాలు చేరుతున్నట్టు విశాలాంధ్ర విలేకరితో గాలి జగదీష్ స్పష్టం చేశారు మా నాన్న ఎక్కడ ఉంటే అక్కడ వారికి మేలు చేయాలని తపనతో ఉండేవారని అదే విధంగా నేను కూడా మేలు చేస్తానని నన్ను ఆదరించి రాజకీయ పార్టీలో ఏ కార్యకర్తలు కూడా నా ప్రవర్తన వలన నష్టం వాటిల్లిందని తెలియజేశారు.

నాటుసారా తయారు చేస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: నాటుసారా తయారుచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకటసుబ్బయ్య అన్నారు.శనివారం మండలంలోని యనమలమంద అటవీప్రా ంతంలో సారా స్థావరాలు ధ్వంసంచేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నాటుసారా తయారు చేసినా,అమ్మినా శిక్షలు తప్పవని హెచ్చరించారు.నాటుసారా తయా రీ కోసం నిల్వ ఉంచిన ఊట ధ్వంసం చేశారు.ఈ కార్యక్రమంలో పిసి గంగయ్య,ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరులో స్వచ్ఛ ఆంధ్ర , స్వచ్ఛ దివాస్

విశాలాంధ్ర -గూడూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రతి మూడవ శనివారం ప్రజలకు స్వచ్ఛతపై స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర , స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు . ఈ క్రమంలో గూడూరు పట్టణంలోని సొసైటీ ప్రాంతంలో నిర్వహించిన స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి , మాజీ గూడూరు మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కిరణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా శీలం కిరణ్ కుమార్ మున్సిపల్ శాఖ సిబ్బంది అధికారులు స్థానిక ప్రజల చేత స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాలను సాధించేందుకు కట్టుబడి ఉంటామని ప్రమాణం చేయించారు . ఈ టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకొని మున్సిపల్ శాఖకు సహకారం అందించి తద్వారా పట్టణ స్వచ్ఛతకు సహకరించాలని కోరారు .అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల నుండి సేకరిస్తున్న చెత్తను తడి చెత్త , పొడి చెత్తగా వర్గీకరించి ప్రజలకు ఉపయోగకరంగా ఉండే విధంగా పలు ఉత్పత్తులను చేయడం జరుగుతుందని కావున ప్రజలు మున్సిపల్ శాఖ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ సిబ్బంది అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు .

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రెండో పట్టణంలోని ఇందిరానగర్ , జానకి రామ్ పేట లో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచు రామయ్య మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు పట్టణాల్లో పారిశుధ్యం మెరుగుపరచడం కోసం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమాల ను నిర్వహిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు , నాయకులు , అధికారులు సమిష్టి కృషి తో స్వచ్ఛ గూడూరు కి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రుద్రరాజు సుధాకర్ రాజు, వేమసాని మురళి నాయుడు, మునగాల చక్రవర్తి,కోసూరు కృష్ణ, రామచంద్రయ్య, లాలు ప్రసాద్ యాదవ్, జీవన్, యస్వంత్, సచివాలయం అడ్మిన్ సెక్రటరీ లు, రాములు,శ్రీనివాస్ యాదవ్, శానిటరీ సెక్రటరీ పోలయ్య , సిబ్బంది పాల్గొన్నారు.

సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - రేణిగుంట : రేణిగుంట మండలం వెంకటాపురం పంచాయతీ పరిధిలోని బంజారా హిల్స్ కాలనీలో శనివారం శ్రీ హథీరాం బావాజీ బంజారా సేవా సంఘ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి మహోత్సవాలు సుగాలీలు సాంప్రదాయ పద్ధతిలో జరుపుకున్నారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి సాంప్రదాయ పద్ధతిలో హోమ పూజ చేసి కొబ్బరికాయలు కొట్టి కర్పూర హారతులు పట్టారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ తరతరాలుగా వస్తున్న తండాల్లో సుగాలీల సాంప్రదాయాలు కనుమరుగవుతున్నాయని,యువత సిటీ కల్చర్కు అలవాటు పడుతున్న పరిస్థితుల్లో తమ సాంప్రదాయాలను కాపాడుకోవడానికి రేణిగుంటలో ప్రత్యేకంగా తండా బంజారా హిల్స్ కాలనీ పేరుతో ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. గిరిజనుల్లో చైతన్యం వస్తుందన్నారు.తిరుపతి, రేణిగుంట సమీపంలో ఒక తండాల ఏర్పాటు చేసి తమ సాంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బంజారా హౌసింగ్ సొసైటీ నాయకులు లక్ష్మీ రామ్ నాయక్, సోమ్యా నాయక్,నారాయణ స్వామి నాయక్,సురేష్ నాయక్,అంజి నాయక్,హేమంత్ నాయక్,ప్రవీణ్ కుమార్,చంద్ర నాయక్,సురేందర్ నాయక్,చౌడ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పలు రైళ్లు దారి మళ్లింపు

విశాలాంధ్ర - గూడూరు : చెన్నై - గుమ్మిడిపూడి వద్ద రైల్వే లైన్ మరమ్మత్తుల కారణంగా ఈ నెల 16, 19, 21వ తేదీలలో పలు రైళ్లు దారి మళ్లించడం జరిగిందని ప్రయాణికులు వివరాల కొరకు రైల్వే స్టేషన్లో సంప్రదిం చాలని గూడూరు రైల్వే స్టేషన్ సూపర్నిటెండెంట్ వెంకటేశ్వరరావు కోరారు గూడూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ లో సూపర్నిటెండెంట్ వెంకటేశ్వర్లు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నై-గుమ్మడిపూడి వద్ద రైల్వే లైన్ మరమ్మత్తుల కారణంగా ఈ నెల 16, 19 ,21,వ తేదీలలో విజయవాడ నుండి చెన్నై వెళ్లే పినాకిని ఎక్స్ప్రెస్ గూడూరు వరకు మాత్రమే వస్తుం దని తిరిగి సాయంత్రం గూడూరు నుండి విజయవాడకు బయలుదేరుతుందని తెలిపారు. అదేవిధంగా ఈ మూడు రోజులు చెన్నై నుండి వచ్చే నవజీవన్ ఎక్స్ప్రెస్ వయా రేణిగుంట మీదుగా గూడూరుకు వస్తుందని వెల్లడించారు. ఇంకా పలు రైళ్లు దారి మళ్లించడం జరిగిందని తెలిపారు

సిడిపిఓఫ్ కృష్ణ మంజరి ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-రేణిగుంట: పోషణ్ బి పడాయి బి అంశంపై అంగన్వాడీ కార్యకర్తలకు మండల కేంద్రమైన రేణిగుంట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో రేణిగుంట సిడిపిఓఫ్ కృష్ణ మంజరి ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యక ర్తలు శిక్షణ కార్యక్రమం గురు శుక్ర శని రోజులలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ హేమావతి మాట్లాడుతూ రక్తహీనతకు గురవుతున్న పిల్లలపై దృష్టి సారించి క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. కిశోర బాలికలు, వారి తల్లులకు సమావేశాలు నిర్వహించి ఆరోగ్య సూత్రాలపై అవగాహన పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

తానంకి ఇంటికి పాశిం

విశాలాంధ్ర-చిల్లకూరు: తెలుగుదేశం ముఖ్య నాయకులు తానంకినానాజీ ఇంటికి గూడూరు శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ శనివారం విచ్చేశారు. తానంకినానాజీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు: సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని బంజారాలు పట్టణంలో బళ్లారి డ్రమ్స్ నడుమ టపాసులు పేల్చుతూ బంజారాల సంప్రదాయ వస్త్రాలతో నృత్యాలు చేస్తూ కొత్త ఇండ్ల నుండి ముడెప్ప సర్కిల్ వరకు భారీగా ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీలో ఆయన చేసిన సేవలను నినాదాలు రూపంలో ప్రజలకు తెలియజేస్తూ ముందుకు సాగడం జరిగింది ఈ సందర్భంగా బంజారా లు మాట్లాడుతూ గొప్ప సంఘసంస్కర్త గిరిజనుల కోసం ఎన్నో పోరాటాలు చేసిన మహనీయుడు ఆనాడు ఆయన చేసిన పోరాటాల వలన గిరిజనులు అనేక రిజర్వేషన్లు పొందుతున్నారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి మన మధ్యలో లేకపోయినప్పటికీ ఆయనను స్మరించుకుంటూ ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకో వడం చాలా సంతోషంగా ఉందన్నారు అనంతరం జన్మదినాన్ని పురస్కరించు కొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీకి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి మద్దతు తెలుపుతూ ఆయన కూడా ర్యాలీలో కొంత దూరం ప్రయాణించడం జరిగింది. టిడిపి పార్టీ నుండి బంజారాలకు ఎల్లప్పుడూ అండదండలు ఉంటాయని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి శ్రీకాంత్ ఇవి రెడ్డి పోలీస్ గిరి గంగాధర్ రమణ సమీపతి యాదవ్ మోహన్ రెడ్డి సయ్యద్ సుహేల్ భాష వందలాది బంజారాలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- మట్టం శ్రావణి రెడ్డి

విశాలాంధ్ర -గూడూరు : ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు ప్రజలను భాగస్వామ్యులు చేయాలని తిరుపతి పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. . గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరు లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు.మట్టం శ్రావణి రెడ్డి స్వయంగా చీపురు పట్టి పారిశుధ్య కార్మికులతో కలిసి రోడ్లను శుభ్రపరిచి మున్సిపల్ కార్మికులలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా మట్టం శ్రావణి రెడ్డి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో పట్టణ ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు యరమాపు హేమ కుమార్ రెడ్డి , కటికాల శ్రీనివాసులు , అల్లం కృష్ణయ్య ,పారిశుధ్య కార్మికులు , తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబంలో ఒక మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ప్రతి కుటుంబంలో ఒక మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని డీఆర్ డీ పీడీ టివిఎస్ శోభన్ బాబు ఆకాంక్షించారు.తిరుపతి రూరల్ మండల సమైక్య మొదటి సమావేశం మండల సమాఖ్య అధ్యక్షురాలు అధ్యక్షతన శనివారం మండల సమైక్య కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డీఆర్ డీ పీడీ టివిఎస్ శోభన్ బాబు హాజరై మాట్లాడుతూ.. ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర పై అవగాహన కల్పించి పొడి చెత్త ,తడి చెత్త, హానికరమైన చెత్తలను మూడు రకాల బుట్టలలో వేసి పంచాయితీ వారు పంపిన చెత్త బండి వారికి ఇవ్వాలన్నారు.ప్రతి ఇంటికి కిచెన్ గార్డెన్ ఏర్పాట్లు చేసుకొని ఇంటికి కావలసిన కూరగాయలు, ఆకుకూరలు పండించుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరారు. ఈ సమావేశానికి మండల సమాఖ్య ఐసీ సభ్యులు, ఏపీఎం,సీసీలు పాల్గొన్నారు.

పుస్తకం వ్యక్తిత్వ, సమాజ వికాసానికి దోహదం

- ఎస్వీయూ ఆంగ్లశాఖాధిపతి సుందరవ

విశాలాంధ్ర-తిరుపతి: పుస్తకం వ్యక్తిత్వ వికాసానికి, సమాజ వికాసానికి దోహదం చేస్తుందని ఎస్వీయూనివర్శిటి ఆంగ్ల శాఖాధిపతి జి.ఎం.సుందరవలి అన్నారు. శనివారం అభినవ ప్రచురణల సంపాదకుడు సాకం నాగరాజు 70 మంది విద్యార్థులకు 'ప్రపంచ కథా సాహిత్యం', జె.డి.శాలింజర్ రచించిన ప్రఖ్యాత నవల 'ద క్యాచర్ ఇక్‌దరై' రెండు పుస్తకాలను ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా సుందరవల్లి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తుందని, పుస్తకం తల్లి పాత్ర వహిస్తుందన్నారు. ప్రపంచ జ్ఞానార్జనకు పుస్తకం తలుపులు తెరుస్తుందన్నారు సాకం నాగరాజు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం గౌరవాధ్యక్షులు టెంకాయల దామోదరం, ఆచార్యులు పాల్గొన్నారు.

ముక్కంటి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 21వ తేదీ నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు రావాలని అపోలో ఆస్పత్రి ఛైర్మన్ ప్రతాప్ రెడ్డిని ఆహ్వానించారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి శనివారం చెన్నైలో ప్రతాప్ రెడ్డిని కలసి ముక్కంటి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రిక అందజేశారు. అదేవిధంగా మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని గుడిమల్లంలోని పరుశరామేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకు రావాలని కూడా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి కోరారు. ఇందుకు ప్రతాప్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

బ్రహ్మోత్సవాలకు తమిళనాడు ముఖ్యమంత్రికి ఆహ్వానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 21 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు రావాలని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ను ఆహ్వానించారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి శనివారం చెన్నైలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ను కలసి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రిక అందజేశారు. అదేవిధంగా శ్రీకాళహస్తీశ్వరస్వామి శేష వస్త్రంతో సన్మానించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరంలోనే శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మూడవ శనివారం ఆలయ మాజీ ఛైర్మన్ మేళం రవి యాదవ్, మండల మాజీ పార్టీ అధ్యక్షులుకే వాసుదేవ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, కార్వేటి నగరం టౌన్ ప్రెసిడెంట్ జగన్నాథం ఆధ్వర్యంలో ఆలయ పరిసరాలు శుభ్రం చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దిలీప్ కుమార్, ఆలయ అర్చకులు హరి స్వామి, ఆలయ సిబ్బంది బాలయ్య భక్తులుతదితరులు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలోనూ కార్వేటినగరం ఎంపీడీవో కార్యాలయంలో పరిసరాలను శుభ్రం చేసి చెత్తను కాల్చివేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి, ఈవో పీఆర్డి నాగరత్నమ్మ, సూపర్డెంట్ విద్యావతి, కృష్ణయ్య, హరికృష్ణతదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా విద్యుత్తు ఏ డి ఈ కార్యాలయంలోనూ విద్యుత్ ఏడిఈ చంద్రబాబు, అసిస్టెంట్ ఇంజనీర్ రామ్మూర్తి, లైన్ ఇన్స్పెక్టర్ దాము ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది లైన్మెన్లు పరిసరాలను పరిశుభ్రంగా చేశారు. చెత్త చెదారాలను కాల్చివేశారు. ఈ కార్యక్రమంలో బాబు, సుమంత్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కార్వేటినగరం పంచాయతీలో శుభ్రంగా సర్పంచ్ ధనంజయ వర్మ వారి ఆధ్వర్యంలో చెత్త చెదారాలు తొలగించారు. అలాగే ముక్కరవాని పల్లె పంచాయతీలో సర్పంచ్ గుణపతి లోకనాథ నాయుడు ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది పరిసరాలను శుభ్రం చేశారు. చాలా పంచాయతీల్లో పరిసరాలు శుభ్రంగా ఉండడం పై ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరిచారు.

జనసేనలో చేరిన కొట్టెడి మధు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వైసీపీ శ్రీకాళహస్తి పట్టణ మాజీ అధ్యక్షులు కొట్టెడి మధు శనివారం జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా ఇతనికి జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి చేరుతున్నట్లు కొట్టెడి మధు ఈ సందర్భంగా తెలియచేశారు. జనసేన బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు కోటా చంద్రబాబు, తోట గణేష్, కావలి శివకుమార్, పేట చంద్రశేఖర్, రాజ్య లక్ష్మి, లక్ష్మి, కవిత, సురేష్, వెంకట రమణ, డుమ్ము రాయల్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నేతలు రాజీనామా చేసి ఎన్నికలకు సిద్ధమా!

సవాల్ విసిరిన టిడిపి నేతలు!

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని మండల కార్యాలయం నందు మండల టిడిపి అధ్యక్షుడు మాధవరెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి శనివారం రోజున మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం రోజున జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో వైసీపీకి చెందిన ఎంపీపీ ఎంపీటీసీలు సర్పంచులు మా ప్రభుత్వం మరియు మండల అధికారులపై ఇష్టానుసారంగా విమర్శలు చేయడం జరిగిందన్నారు వారి విమర్శలను ఖండిస్తున్నామన్నారు గతంలో స్థానిక ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీ నాయకుల నామినేషన్లు చింపేసి ఇనామినేషన్ అయ్యి నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు మాపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు మండల అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని మండల సర్వసభ్య సమావేశాలు జరగడానికి సహకరిస్తుంటే దానిని అదునుగా చూసుకుని వైసిపి ఎంపీపీ భాస్కర్ రెడ్డి ఎంపీటీసీలు సర్పంచులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు మేము తలుచుకుంటే మండల సర్వసభ్య సమావేశం జరిగే అవకాశం లేదు అన్నారు గత ప్రభుత్వ పాలనలో మండలంలోని వైసీపీ నేతలు ప్రజల ఆస్తులను ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టి కోటీశ్వరులు కావడం జరిగిందన్నారు అంతే కాకుండా మండల ప్రజాపరిషత్ కు సంబంధించిన కోటి 30 లక్షలు నిధులు స్వాహా చేయడం జరిగిందన్నారు. ఆ నిధుల స్వాహా పై ఇంతవరకు నీకు తేల్చలేదన్నారు ఇలాంటి నిధులు వైసిపి నేతలు దోచుకోకుండా ఉండడం కోసమే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కాపల ఉన్నామన్నారు. మేము కార్యాలయంలో ఉంటే రైతులు గాని ప్రజలు గాని వారి వారి సమస్యలు చెబుతుంటే వాటిని మేము అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తున్నామన్నారు. కానీ టిడిపి అడ్డాగా మార్చుకున్నామని వైసిపి నేతలు విమర్శలు చేయడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. గతంలో ఇష్టం వచ్చినట్లు చెరువులో మట్టి తరలిస్తూ వ్యాపారం చేసుకున్న వైసిపి నేతలు నేడు మా పార్టీపై నిందలు వేస్తున్నారన్నారు. రైతన్నలు తమ పొలాలకు ఒకటో రెండో ట్రాక్టర్లు మట్టి తోలుకుంటుంటే మేం ఏదో వ్యాపారం చేసినట్లు విమర్శలు చేస్తున్నారన్నారు. వైసీపీ నేతలకు దమ్ము ధైర్యం ఉంటే వారి పదవులకు రాజీనామా చేసి ఎన్నికలకు సిద్ధం కావాలని సవాలు విసురుతున్నామన్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత వారికి ప్రోటోకాల్ వస్తుంది తప్ప ఇనామినేషన్ అయిన వారికి ప్రోటోకాల్ ఇవ్వడం జరగదు అన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని మండల అభివృద్ధికి మాతో కలిసి రావాలని పిలుపునిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సి వి రెడ్డి పోలీస్ గిరి శ్రీకాంత్ సమీపతి యాదవ్ మోహన్ రెడ్డి భీమ్ గాని పల్లి రమణ గంగాధర్ సుబ్రహ్మణ్యం నాగరాజు కోలాట వెంకటరమణ జనసేన నాయకులు నరేష్ చైతన్య రాయల్ తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు నియోజకవర్గ జనసేన నాయకులు

వేణుగోపాల్ రెడ్డిచే కొనసాగుతున్న విరాళాల పరంపర!

విశాలాంధ్ర-పుంగనూరు: జనసేన నియోజకవర్గ నాయకుడు ఎన్వీఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్.వేణుగోపాల్ రెడ్డి పలు ఆలయాలకు శనివారం రోజున విరాళాలు అందజేశారు. చదళ్ల పంచాయతీ గొల్లపల్లిలో వెలసిన శ్రీ భండన స్వామి సమేత అక్కదేవతల ఆలయానికి రూ. లక్ష విరాళంగా అలాగే బండ్లపల్లిలోని శ్రీ బోయకొండ గంగమ్మ విగ్రహం కోసం ఆలయ కమిటీ వారికి రూ.35 వేలు విరాళంగా అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైందవ సాంప్రదాయ తరతరాల ఆస్తిగా సాగుతున్న ఆలయాల పరిరక్షణకు ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. భగవంతుని ఆశీస్సులతో నాకున్న దానిలో రాబోయే రోజుల్లో కూడా ఆలయాల అభివృద్ధికి విరాళాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శివకుమార్ రెడ్డి, నియోజక వర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ చిన్నారాయల్, నరేంద్ర రెడ్డి, నారాయణరెడ్డి, రూరల్ అద్యక్షులు విరూపాక్ష, పట్టణ అధ్యక్షుడు నరేష్ రాయల్, చైతన్య రాయల్ మరియు ఎన్వీఆర్ ట్రస్ట్ సభ్యుల తదితరులు పాల్గొన్నారు.

కుర్ర కాలువలో అక్రమ కట్టడాలు కుల్చివేత

జగనన్న లే అవుట్లో ఆక్రమిస్తే కఠిన చర్యలు

తాసిల్దార్ సురేష్ బాబు

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట మండలం జి పాలెం పంచాయితీ లోని జగనన్న కాలనీలో పేదల ఫ్లాట్లలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను తాసిల్దార్ సురేష్ బాబు తొలగించారు. గత వైకాపా ప్రభుత్వం అర్హులైన పేదవారికి ఇంటి పట్టాలు మంజూరు చేసింది. అందులో రేణిగుంట మండలం జి పాలెం పంచాయతీ, పద్మా నగర్ సమీపంలోనీ జగనన్న కాలనీలో పేదలకు ఇచ్చిన 10 ఫ్లాట్లలో తిరుపతికి చెందిన వ్యక్తులు ప్రహరీ గోడ కట్టారు. పట్టాదారులు తమ స్థలాన్ని చూసుకోవడానికి వెళ్లగా అక్కడ ఆక్రమించి ప్రహరీ గోడలు ఉండడం చూసి తహశీల్దార్ కు ఫిర్యాదు చేశారు. విచారించిన తాసిల్దార్ శనివారం రెవెన్యూ సిబ్బంది ద్వారా జెసిబి తో అక్రమ కట్టడాలను తొలగించారు. ప్రభుత్వ భూములు, జగనన్న లేఅవుట్లో ఎవరైనా కబ్జాకు పాల్పడితే పోలీస్ కేసులతోపాటు కఠిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ హెచ్చరించారు.

పరిసరాల పరిశుభ్రతను పాటిద్దాం

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణ వనం మండల కొండల చెరువు గ్రామ పంచాయతీ నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో గుణశేఖర్ ఇఓపిఆర్ డి వేణయ్య కొండలచెరువు గ్రామపంచాయతీ కార్యదర్శి మునివాసులు వీరు ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని శనివారం ఉదయం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ పాల్గొని ఈ భాగంలో ప్రతి నివాసం వద్ద వెళ్లి తడి పొడి చెత్త వేరు చేయుట విధానంలో అవగాహన నిర్వహించారు ఈ ప్రభుత్వం పిలుపు మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క చోట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారుల గ్రామ సర్పంచ్ పళని ప్రజా ప్రతినిధులు గ్రామ కార్యదర్శు సచివాలయం సిబ్బందిలో గ్రామస్తులు విద్యార్థులు యువకులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతంగా చేశారు.

అర్జీలను స్వీకరించిన టిడిపి ఇన్చార్జ్

విశాలాంధ్ర-పుంగనూరు: మండల పర్యటనకు వచ్చిన నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి శనివారం నా పట్టణంలోని బైపాస్ సర్కిల్లో ప్రజా ఆర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తున్నామన్నారు ప్రజా సమస్యలన్నిటిని అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి వెంటనే పరిష్కారం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు పార్టీ నాయకులు కార్యకర్తలు ఇదేవిధంగా వారంలో ఒకరోజు ప్రజా ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారం కోసం పనిచేయాలని సూచించడం జరిగింది అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు ఎప్పటికప్పుడు అందే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కవిత మైనార్టీ యువ నాయకుడు సయ్యద్ సుహేల్ భాష తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నివారిద్దాం

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి కోకిలి జయరామరెడ్డి చారిటబుల్ సొసైటీ మరియు రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్లాస్టిక్ వాడకాన్ని నివారిద్దాం అనే ర్యాలీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని ఎక్కువగా వినియోగించడం వల్ల మానవుల ఆయురారోగ్యం తగ్గుతుందని, మరీ పట్టణాల్లో పశువులు కూడా ఈ ప్లాస్టిక్ తిని త్వరగా చనిపోతున్నాయని తెలిపారు, ప్లాస్టిక్ ని వాడి డ్రైనేజీ నందు వేయడం వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, కావున వాటికి బదులు గుడ్డ సంచుల్ని వాడాలని సూచించారు. తరువాత ప్రతి షాపు వారికి గుడ్డ సంచులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోకిలి జయరామ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ అధినేత.. సురేష్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి ,జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, సూళ్లూరుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆకుతోట రమేష్, కిషోర్,వచ్చ మాధవ నాయుడు, తిరుపతి జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చిట్టెటి పెరుమాళ్, అలవల శ్రీనివాసులు,ఆది నారాయణ రెడ్డి,నలజాం రాము, హనుమంత్ రావు,శ్రీధర్, చీమలదిన్నె రమణయ్య,దంతల రవి, వెంకటేష్, కొండలరావు, అలీ, గుర్రం ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతను కాపాడుదాం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ప్రతి ఒక్కరు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తుమ్మల గుంట టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బిరుదాల భాస్కర్ రెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం తుమ్మలగుంట పంచాయతీలో పంచాయతీ అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు, ప్రజలతో కలిసి బిరుదాల భాస్కర్ రెడ్డి స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిరుదాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పిలుపు మేరకు ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం ద్వారా అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామాల్లోనూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. అంతకు ముందు పంచాయతీ అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు,ప్రజలతో కలిసి ఆయన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ అమలు పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే ఆరణి

విశాలాంధ్ర-తిరుపతి: షష్టి షణ్ముఖ యాత్రలో జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ శనివారం ఉదయం తిరుత్తణి కి చేరుకోగా ఆయనకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరూ కలిసి సుబ్రమణ్యం స్వామి ఆలయం కు చేరుకోగా ఆలయ అధికారులు స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుత్తణి ఆలయంలో పూజలతో షష్టి షణ్ముఖ యాత్ర ముగిసింది. దీనితో పవన్ కళ్యాణ్ విజయవాడకి బయలుదేరి వెళ్లారు. ఈ పూజల్లో పవన్ కళ్యాణ్ తనయుడు అకిరా నందన్, టిటిడి బోర్డు మెంబర్ ఆనంద్ సాయి, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తిరుపతి నగర అధ్యక్షులు రాజా రెడ్డి, బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ తిరుపతిలో అందరూ భాగస్వాములు కావాలి

డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, మునికృష్ణ

విశాలాంధ్ర-తిరుపతి: స్వచ్ఛ తిరుపతిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, మునికృష్ణ లు ప్రజలకు పిలుపునిచ్చారు. తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో వేర్వేరుగా చెత్త ఇవ్వడంపై సింగాలగుంటలో ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరంలో పరిశుభ్రత కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఇందులో ప్రజలందరూ భాగస్వాములు అవ్వాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, పరిసరాలు, కార్యాలయాలు శుభ్రం చేసుకుంటే మన వీధితో పాటు, మన నగరం శుభ్రంగా ఉంటుందని అన్నారు. అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు అందరూ కూడా మన ఇంటితో పాటు, మన కార్యాలయం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. డిప్యూటీ కమిషనర్ అమరయ్య మాట్లాడుతూ విద్యార్థులు అందరూ పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని, మీ తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నరేంద్ర, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, డి.ఈ.లు రాజు, మధు, మహేష్, రమణ, ప్రసాద్, లలిత, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ నరేంద్ర, ఫైర్ ఆఫీసర్ శ్రీకాంత్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

కామ్రేడ్ సీతాభాస్కర్ ఆకస్మిక మరణం

విశాలాంధ్ర-చిల్లకూరు: తిరుపతి జిల్లా, గూడూరు నియోజకవర్గం చిల్లకూరు మండలం నెలబల్లి-రెట్టపల్లి గ్రామానికి చెందిన కామ్రేడ్ సీతా భాస్కర్ (68) స్వల్ప అనారోగ్యంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అకస్మాత్తుగా గుండెపోటుకు గురికావడంతో తుదిశ్వాస విడిచారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. ప్రభాకర్, సిపిఐ నాయకులు శశికుమార్ , కాలేషా, చంద్రన్న, నారాయణ, రమేష్, రఘురామయ్య లు సీతాభాస్కర్ అకస్మిక మరణం పట్ల దిగ్భ్రాంతిని తెలుపుతూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. సీతాభాస్కర్ పార్థీవ శరీరానికి ఎర్రజెండా కప్పారు. నినాదాలతో జోహార్లు ప్రకటించారు. అంత్యక్రియలలో పాల్గొన్నారు. ప్రభాకర్ మాట్లాడుతూ సీతా భాస్కర్ 1978 నుండి సిపిఐ లో పనిచేస్తున్నారని, యువజన సంఘం లో పని చేసాలని, ఉమ్మడి నెల్లూరు జిల్లా సమితి సభ్యులుగా , చిల్లకూరు మండల సిపిఐ పార్టీ కార్యదర్శిగా, వ్యవసాయ కార్మిక సంఘం లో పనిచేసారని తెలిపారు. సిపిఐ పార్టీ మంచి చురుకైన కామ్రేడ్‌ను కోల్పోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు.

జెఈఈ మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించిన కె.పి.ఎస్ పూర్వ విద్యార్థిని

విశాలాంధ్ర-కుప్పం: కుప్పం పబ్లిక్ స్కూల్ లో ఎల్.కేజీ నుండి పదవ తరగతి వరకు చదివిన, కమతమూరు గ్రామానికి చెందిన వి.కే. బాలసుబ్రమణ్యం(రాము) కుమార్తె జాహ్నవి (రి.నెం 250310766305) జెఈఈ మెయిన్స్ పరీక్షల్లో 82 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్పర్సన్ శాంతా నాగరాజ్, ప్రధానోపాధ్యాయురాలు దమయంతి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు జాహ్నవిని అభినందించారు. జెఈఈ మెయిన్స్ లో ఉత్తీర్ణత సాధించి జాహ్నవి ఎందరో జెఈఈ మెయిన్స్ ఆశావహులు అయిన విద్యార్థినీ విద్యార్థులకు, యువతకు ఆదర్శంగా నిలిచారని అన్నారు.

నిబంధన మేరకు ఖర్చు చేయలేదు తప్ప నిధులు దుర్వినియోగం కాలేదు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం దాసుకుప్పం, కొత్తమారికుప్పం పంచాయతీలలో నిబంధనల మేరకు ఖర్చు చేయలేదు తప్ప, నిధులు దుర్వినియోగం కాలేదని స్థానిక పంచాయతీరాజ్ విస్తరణ అధికారి తరుణాక్ష రెడ్డి స్పష్టం చేశారు. పంచాయతీ నిధులు స్వాహా చేసిన సెక్రెటరీ అనే శీర్షిక న విశాలాంధ్ర దినపత్రికలో శనివారం వార్తా కథనం ప్రచురితమయ్యాయి.దీనిపై మండల పరిషత్ ఈవో అండ్ పిఆర్ స్పందించారు. పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక మేరకు ఇటు దాసుకుప్పం, కొత్తమారికుప్పం పంచాయతీలలో 15వ ఆర్థిక సంఘం నిధులు ఖర్చు చేయలేదని ఆరోపణ నేపథ్యంలో దీనిపై విచారణ ప్రారంభించామన్నారు. పంచాయతీ నిధులు వ్యయంపై పూర్తిస్థాయిలో రికార్డులు పరిశీలించిన తర్వాత దీనిపై తదుపరి నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామన్నారు.

చెత్త దిబ్బలను తొలగించి వాటి స్థానంలో మొక్కలు పెంచాలి

విశాలాంధ్ర-సత్యవేడు: గ్రామీణ ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్త దిబ్బలను తొలగించి వాటి స్థానంలో చెట్లు పెంచాలని సులురుపేట డిఎల్పిఓ రవీంద్రబాబు కోరారు. శనివారం కాలమనాయుడుపేట,సత్యవేడు పట్టణంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యం లో గ్రామ సర్పంచులు జయ,మంజుల రమేష్ అధ్యక్షతన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం జరిగింది.ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిఎల్పిఓ రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఇందులో ముఖ్యంగా పిచ్చి మొక్కలను తొలగించడం,చెత్తను తొలగించడం వంటి పనులు చేయాలన్నారు.తద్వారా సేకరించిన పొడి చెత్తను తడి చెత్తను వేరు చేసి బృందావనాలకు తరలించాలన్నారు. ఆయా బృందావనాల్లో వర్మీ కంపోస్ట్ను తయారు చేసి రైతులకు అతి తక్కువ ధరకు విక్రయించాలన్నారు. మురుగు కాలువలు ఉన్నచోట చెత్త పేరుకు పోకుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీ అధికారులపై ఉందన్నారు. పారిశుద్ధ్య పనులు చేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు భద్రత కిట్లు అందజేయాలన్నారు. తదనంతరం స్వచ్ఛందర కార్యక్రమంలో భాగంగా కాలమనాయుడుపేటలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ విస్తరణ అధికారి తరుణాక్ష రెడ్డి, సత్యవేడు పంచాయతీ సెక్రెటరీ ముని రవికుమార్, హరీష్, ఉపాధి ఏపీవో కృష్ణయ్య,మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కోటేశ్వరి, పలువురు సంఘమిత్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన వాలీబాల్ టోర్నమెంట్

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: గంగ జాతరను పురస్కరించుకొని బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో నిర్వహించినటువంటి వాలీబాల్ టోర్నమెంట్ ఈరోజు ఘనంగా ప్రారంభమైంది బెంగళూరు మెద్రాసు అనంతపూర్ కర్నూలు చిత్తూరు బంగారుపాలెం కడప కోలార్ కే జి ఎఫ్ రాయవెల్లూరు తిరుపతి తదితర జిల్లాల నుండి క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు ఈ పారబోత్సవ ఇనాగరేషన్ ఫంక్షన్కు మండల ఎంపీపీ మోగసాల రెడ్డప్ప వార్డ్ మెంబర్లు చంద్రస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు

విశాలాంధ్ర-పుత్తూరు: దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ను తీర్చిదిద్దాలని లక్ష్యంతో స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పుత్తూరు మునిసిపల్ కమీషనర్ మంజునాథ్ గౌడ అన్నారు. ఒక దశాబ్ద కాలంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛభారత్ ఉద్యమాన్ని నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమం స్ఫూర్తితో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా ఈరోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరులో ఏర్పాటు చేసినటువంటి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ పాల్గొని స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమము యొక్క లక్ష్యాలను వివరించారు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పరిశుభ్రత, మంచి ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, తడి పొడి చెత్తను వేరు చేయడం మొదలైన ముఖ్యాంశాలను గురించి వివరిస్తూ..వీటిని అందరూ చిత్తశుద్ధితో పాటించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమౌళి తెలియజేశారు.. స్వచ్ఛ ఆంధ్ర ఉద్యమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని ప్రిన్సిపాల్ తెలిపారు. అనంతరం విద్యార్థుల చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ ను చేయించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం సమన్వయకర్త డాక్టర్ వెంకట కృష్ణయ్య, ఎన్ ఎస్ ఎస్ అధికారి డాక్టర్ కే శ్రీనివాస్, డాక్టర్ ఎ దేవకి, డాక్టర్ జి తిరుమలయ్య, డాక్టర్ కుమార శ్రీదేవి, డాక్టర్ పి వరలక్ష్మి, తదితర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం:ఎంపిడివో

విశాలాంధ్ర-తొట్టంబేడు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని తొట్టంబేడు ఎంపీడీవో పి.సురేంద్రనాథ్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం తొట్టంబేడు, రౌతుసూరమాల పంచాయతీల పరిధిలో 'స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో సురేంద్రనాథ్ హాజరయ్యారు. ఈ రెండు చోట్ల ర్యాలీలు నిర్వహించారు. తడి చెత్త, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సురేంద్రనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఉన్నతాశయంతో 'స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. ప్రజలు ఇందుకు సహకరించాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

ఎపిఎస్ఆర్టిసి ఛైర్మన్ కొనకల నారాయణరావుకు

జిల్లా గౌడ సంక్షేమ సంఘం నేతలు ఘన స్వాగతం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : తిరుపతికి విచ్చేసిన ఎపిఎస్ఆర్టిసి ఛైర్మన్ కొనకల నారాయణ రావుగౌడ్‌కు తిరుపతి రేణిగుంట విమానాశ్రయంలో శ్రీ బాలాజీ తిరుపతి జిల్లా గౌడ సంక్షేమ సంఘం నాయకులు స్వాగతం పలికి, ఘనంగా సన్మానించారు. అనంతరం వారు ఆర్టిసి బస్సులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, గౌడ్ కల్లు గీత కార్మికులకు వచ్చిన వైన్ షాపులలో అక్రమముగా బినామీగా ఉన్న వారిని తొలగించాలని, ఆర్టిసిలో నిరుద్యోగులకు ఉద్యోగాలు త్వరగా పూర్తి చేయాలి ఛైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మోహన్ గౌడ్, కేతే నారాయణ గౌడ్, తిరుక్కాల పురుషోత్తంగౌడ్, సి.శ్రీనివాస్ గౌడ్, పర్వాతాల చంద్రశేఖర్ గౌడ్, ఎ.శ్రీ రాములు గౌడ్, బి.రాజశేఖర్ గౌడ్, టి. ఆనంద్ గౌడ్, యు.ఢిల్లీప్ గౌడ్, టి.యువ సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు పురస్కరించుకొని శనివారం తిరుపతి కలెక్టర్ ఆఫీసు లో జరిగిన మీటింగ్ లో మంగళం లోని క్రిసెండో పాఠశాల విద్యార్థులు పాల్గొని రోడ్డు ప్రమాదాలు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్,తిరుపతి జిల్లా లోని రవాణా అధికారులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు బహుమతిని ప్రధానం చేశారు.

రోడ్లు ఆక్రమిస్తే చర్యలు తప్పవు:కమిషనర్

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలో వ్యాపారస్తులు రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారని ఇలా నిర్వహించడం వలన ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుందని రోడ్లపై యాక్సిడెంట్ అయ్యే అవకాశం కూడా ఉన్నందున వ్యాపారస్తులు వారి షాపుల హద్దులు దాటి రోడ్లపై ఎలాంటి వస్తువులు ఉంచరాదని అలా ఉంచితే వారిపై కఠిన చర్యలు తప్పవని సులూరుపేట మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య శనివారం పట్టణ వీధుల్లో రోడ్లను ఆక్రమించి వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారస్తులకు తెలిపారు. పట్టణ అభివృద్ధికి వ్యాపారస్తులందరూ తోడ్పడాలని కోరారు. రోడ్లపై తోపుడు బండ్లు పెట్టి వ్యాపారం నిర్వహిస్తున్న చిరు వ్యాపారస్తులు ట్రాఫిక్ అంతరాయం లేకుండా వ్యాపారం నిర్వహించుకోవాలని రోడ్లను ఆక్రమించి వ్యాపారం నిర్వహిస్తే జరిమానా విధిస్తారని తెలిపారు. అలాగే వ్యాపారస్తులు సైడ్ కాలువలపై బండరాలను వేసి వర్షపు నీరు కాలువలోకి వెళ్లకుండా కాలువలను పూడ్చి వేస్తున్నారని, అలా పూడ్చి వేయడం వలన రోడ్లపై వర్షపు నీరు నిలబడుతున్నాయని వెంటనే కాలవలపై ఉన్న బండరాలను తొలగించాలని కమిషనర్ తెలిపారు.

చెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని దుర్గ సముద్రం పంచాయతీ బండమీద పల్లి గ్రామని వాసి గంగాధర 29 సంవత్సరాలు ఆటో నడుపుతూ కూలి పని చేస్తూ జీవనం గడిపేవారు అతనికి ఇద్దరు ఆడపిల్లలు యధావిధిగాని కూలి పని కోసం శనివారం కూతురు గ్రామ సమీపంలో చింతకాయలు కోయుటకు కూలి పనికి చింత చెట్టు నుంచి కాలు దారి కింద పడడంతో హరావుటిన చౌడేపల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తరలిస్తుండగా మార్గమధ్యంలోని మరణించినట్లు తెలిపారు సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు ఆరోగ్య కేంద్రానికి తండోపతండాలుగా తరలివచ్చారు సమాచారం తెలుసుకుని పోలీస్ సిబ్బంది దర్యాప్తు చేపడుతున్నారు

పరిశుభ్రతతోనే ఆరోగ్య కరమైన సమాజం

చిత్తూరు డిఆర్డిఏ పిడి శ్రీదేవి

విశాలాంధ్ర -చిత్తూరు: పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని స్థాపించవచ్చని చిత్తూరు డిఆర్డిఏ పిడి శ్రీదేవి తెలిపారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా చిత్తూరులోని డిఆర్డిఏ కార్యాలయంతో పాటు, జిల్లా సమాఖ్య ప్రాంగణంలో డి ఆర్ డి ఏ అధికారులు సిబ్బంది శ్రమదానంతో పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంటే అందరూ ఆరోగ్యంగా ఉంటార న్నారు. పరిసరాల శుభ్రత అంటే ప్రభుత్వము లేదా పారిశుధ్య కార్మికులదే బాధ్యత అనే విషయాన్ని అందరూ పక్కన పెట్టి అందరూ బాధ్యతాయుతంగా పరిసరాల శుభ్రత పరంగా చొరవ చూపాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ (ఫోటో 61)

విశాలాంధ్ర - గుడిపాల :గుడిపాల మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులచే శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కాతంబి ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రతతో పాటు మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చునని తెలియజేశారు, అనంతరం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు తర్వాత అధ్యాపకులు విద్యార్థులు పాఠశాల చుట్టూ పక్కల పరిసరాలను శుభ్రం చేశారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ సాకారం కావాలంటే

ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకూ అన్ని వర్గాల ప్రజలు అంకిత భావంతో భాగస్వాములు కావాలని అప్పుడే స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ సాకారం అవుతుందని తిరుపతి రూరల్ మండల ఎంపీడీఓ కే.రామచంద్ర పిలుపునిచ్చారు.ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెరుమాళ్ళపల్లి పంచాయితీ ప్రజలు,అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మూడో శనివారం "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని అన్ని వర్గాల వారు అన్ని పంచాయితీలలో, గ్రామాలలో,ప్రభుత్వ కార్యాలయాలలో అంకిత భావంతో పాల్గొని విజయవంతంగా నిర్వహించాలన్నారు.ఈ నెల ఫిబ్రవరి మాసంలో సోర్స్-రిసోర్స్ థీమ్ తో కార్యక్రమాన్ని మనం చేపడుతున్నామని,గత నెల నుండి ఈ కార్యక్రమం నిర్వహించుకుం టున్నామని చెప్పారు.తడి చెత్త - పొడి చెత్త పై ప్రజలకు ఎంపీడీఓ అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ తమ ఇంటిలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త న తడి వేరు చేసి వారి ఇంటి వద్దకు వచ్చే పారిశుధ్య కార్మికులకు అందించాలని, అందు కొరకు బుట్టలు అందిస్తున్నామని అన్నారు. అనంతరం గ్రామస్థులతో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంపై మానవహారం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ వెంకటనారాయణ, సచివాలయ సిబ్బంది,పంచాయితీ సిబ్బంది, వెలుగు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

యువత దాతృత్వం ప్రసంశనీయం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలం లోని గంటావారి పల్లికి చెందిన యువత దాతృత్వం ప్రసంశనీయం అని మండల విద్యాశాఖ అధికారి దాము అన్నారు. శనివారం గంటావారి పల్లి ప్రాథమిక పాఠశాల కు విద్యార్థుల కు అవసరమయిన 15వేలు విలువగల ప్రింటర్ అందజేసి యువత ప్రశంసలు అందుకున్నారు.ఇలాగే యువత ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు విద్యాసమాగ్రి అందించి తోడ్పాటును అందించాలని ఉపాధ్యాయురాలు రెడ్డెమ్మ కోరారు.ఈ కార్యక్రమంలో మధుసూదన్ ,హేమశేఖర్,మునికృష్ణారెడ్డి ,దేవరాజులు రెడ్డి,నరేష్ రెడ్డి,తులసిరాం రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,నాగరాజు రెడ్డి,హరి కుమార్ రెడ్డి,కృష్ణ ప్రసాద్ రెడ్డి,హరీశ్ రెడ్డి,జగన్నాథ రెడ్డి,సాయి కుమార్ రెడ్డి,రవి రెడ్డి,నాగరాణి,అర్జున్ రెడ్డి,నారాయణ యదవ్,తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలోని నేంద్రగుంట వద్ద తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి తారక రామారావు విగ్రహం ఏర్పాటు చేయడానికి చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని శనివారం స్థానిక నాయకులతో కలసి స్థలాన్ని పరిశీలించారు.నేంద్రగుంట జాతీయ రహదారి సమీపంలో త్వరలోనే ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా తానంకినానాజీ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-చిల్లకూరు: గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తానంకి నానాజీ పుట్టినరోజు వేడుకలు శనివారం చిల్లకూరులో ఘనంగా జరిగాయి. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు ఉప్పూరు వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కమ్మవారిపాళెం నాయుడు, యేరూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి, నాంచారమ్మ పేట ప్రవీణ్ రెడ్డి, బూదనం శబ్ద సాయిబాబా మందిరం వ్యవస్థాపకులు సూరానేని రామచంద్రరావు దంపతులు, మైలాం శ్రీనివాసులు రెడ్డి, కడివేడు జానకి, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు

సర్టిఫికేట్ల ప్రధానం

విశాలాంధ్ర - కుప్పం: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ కలలుగనే మహిళల పారిశ్రామిక తోడ్పాటు లో భాగంగా అలీఫ్ సంస్థ, కడ సహకారంతో 5 రోజుల పాటు కార్యక్రమం ను నిర్వహించారని ఎపిఎస్ఆర్టీసీ వైస్ చైర్మెన్ పీఎస్ మునిరత్నం తెలిపారు. మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తల శిక్షణ కార్యక్రమం 5 రోజుల పాటు విజయవంతంగా జరిగిందని అన్నారు. ఈ ముగింపు కార్యక్రమంలో పాల్గొని మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను అభినందిస్తూ గుర్తింపు సర్టిఫికెట్లు ను ఎపిఎస్ఆర్టీసీ వైస్ చైర్మెన్ పీఎస్ మునిరత్నం, తిరుపతి తిరుమల దేవస్థానం బోర్డు మెంబర్ వైద్యం శాంతరాం, తెలుగుదేశం పార్టీ నేతలు రాజకుమార్, సుబ్బు అందజేశారు.

ప్రశాంతంగా ముగిసిన సర్వసభ సమావేశం

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆలస్యంగా మొదలైన సర్వసభ్య సమావేశం రస బసగా మొదలైన కానీ ప్రశాంతంగా ముగిసింది స్థానిక జడ్పిటిసి దామోదర్ రాజు మాట్లాడుతూ సర్వసభ్య సమావేశం శనివారం 9 గంటల సమయంలో సమావేశం ఉందని వినతి పత్రం పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు మండలంలో అభివృద్ధిపై దృష్టి పెట్టి అధికారులు పనిచేయాలని ఆయన అన్నారు ప్రతి సమావేశానికి ఎంపీటీసీలు సర్పంచులు అన్ని శాఖల కు చెందిన అధికారులు హాజరుకావాలని ఆయన తెలిపారు

పరిశుభ్రతకు ప్రాధాన్యం

ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కె. సంతోష రావు

విశాలాంధ్ర -తిరుపతి : ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని వివిధ కార్యాలయాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలని ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు సూచించారు. ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో శనివారం ఉదయం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ కె. సంతోష రావు మాట్లాడుతూ ప్రతి కార్యాలయంలోనూ పరిశుభ్రత కోసం కొంత సమయాన్ని కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సంకల్పానికి కట్టుబడి అందరూ కట్టుబడి ఉండాలని కోరారు. స్వచ్ఛతలో భాగంగా తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమన్నారు. రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ వంతు కృషి చేయాలన్నారు. ఈ అంశంపై ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్/ఫైనాన్స్ (ఎఫ్‌ఏసి) వై. లక్ష్మీ నరసయ్య, చీఫ్ జనరల్ మేనేజర్ డీఎస్ వరకుమార్, జనరల్ మేనేజర్లు సి. ప్రసాద్, ఎం. కృష్ణారెడ్డి, సిహెచ్ రామచంద్ర రావు, డి. సురేంద్ర రావు, యం. మురళి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీలో వేడుకగా పుస్తకావిష్కరణ

- శేషాచల కొండకోనల్లో, సముద్రం, శ్రీగంధం పుస్తకాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-సత్యవేడు: శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో శనివారం శ్రీసిటీ బిజినెస్ సెంటర్ లో నిర్వహించిన పుస్తకావిష్కరణ కార్యక్రమంప్రఖ్యాత రచయితలు, సాహిత్య విశ్లేషకులు, పుస్తక ప్రియులతోవేడుకగాసాగింది. ఇందులో ప్రముఖ పర్వతారోహకుడు,రచయిత,వక్త భూమన్ రచించినశేషాచల కొండకోనల్లో పుస్తకాన్నిశ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆవిష్కరించగా,డా. కనుపూరు శ్రీనివాసులు రెడ్డి రచించిన సముద్రం మరియు శ్రీగంధం అనే రెండు తెలుగు కథాసంపుటాలనుడాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి,సన్నారెడ్డి రాజగోపాలరెడ్డి విడుదల చేశారు.రచయిత భూమన్ తన స్వీయ అనుభవాలతో శేషాచల కొండల అందం మరియు ఆధ్యాత్మిక సారాన్ని వివరిస్తూ 'శేషాచల కొండకోనల్లో' పుస్తకాన్నిఅద్భుతంగా తీర్చిదిద్దారు. తన ప్రకృతి ప్రయాణాన్ని కళ్ళకు కట్టేలా దృశ్యరూపంలో పొందుపరిచారు.పాఠకులను ప్రకృతి ప్రేమికులుగా, ట్రెక్కింగ్ పట్ల ఆసక్తినిపెంచేలా పుస్తకాన్ని రచించారు. రైతులు,స్త్రీలు,మానవ సంబంధిత పలు అంశాలను లోతుగా స్పృశిస్తూ చిన్న చిన్న కథా సంపుటాలనురచయిత శ్రీనివాసులురెడ్డి తన సముద్రం,శ్రీగంధం పుస్తకాలలో చక్కగా పొందుపరిచారు.సాహిత్యం నాగరికతకు ఆత్మగా అభివర్ణించినశ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి,తరాలను తీర్చిదిద్దేస్ఫూర్తినిచ్చే కథలద్వారా ఇది ముందుకు సాగుతుం దన్నారు.సాహిత్య ప్రాభవాన్ని పెంపొందించడానికి శ్రీసిటీ కట్టుబడి ఉందన్నారు. తెలుగు సాహిత్యాన్ని ప్రోత్సహించడంలో శ్రీవాణినిబద్ధతనుఈ పుస్తకావిష్కరణ కార్యక్రమం పునరుద్ఘాటిస్తుందని ఆయన పేర్కొన్నారు. డా.రవీంద్రసన్నారెడ్డి చేతులమీదుగాపుస్తకావిష్కరణ జరగడం తానుగౌరవప్రదంగా భావిస్తున్నానని రచయిత భూమన్ అన్నారు. శ్రీసిటీలో విజ్ఞానం, సాంస్కృతిక వృద్ధిని పెంపొందించాలనేఆయన దృష్టికి సరితూగే రీతిలోనేప్రకృతి, మానవ సంబంధాలను స్పృశించే అంశాలతో తన పుస్తక సారాంశం ముడిపడి ఉందన్నారు.రచయిత డా.కనుపూరు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ,కథ అంటే కేవలం పదాల సమాహారమే కాదు జీవిత ప్రతిరూపం అని వ్యాఖ్యానించారు. ఈ కథలను పాఠకులకు చేరువ చేయడంలో శ్రీసిటీ-శ్రీవాణి సహకారం అభినందనీయమన్నారు. సాహిత్యాభివృద్ధికి డా.రవీం ద్ర సన్నారెడ్డి చేస్తున్న కృషిని కొనియాడారు.పుస్తకావిష్కరణ అనంతరం ప్రముఖ సాహిత్య విమర్శకులు డా.ఆర్.ఎం.ఉమామహేశ్వరరావు, ప్రొఫెసర్ పేటశ్రీ, జింకా నాగరాజు, డాక్టర్ పెళ్లకూరు జయప్రద, డాక్టర్ పెరుగు రామకృష్ణ,రచనల సాహిత్య ప్రాముఖ్యత, కథన శైలి, ఇతి వృత్త సంపన్నతపై తమ అవగాహనా దృక్పథాన్ని పంచుకున్నారు.సమకాలీన తెలుగు సాహిత్య ంపై పుస్తకాల ప్రభావం,రచయితల విలక్షణమైన కథాకథన శైలి,కథనాలలోని భావోద్వేగ మరియు తాత్విక సమ్మేళనం, నేటి సమాజంలో ఇతివృత్తాల ప్రాముఖ్యతను వివరిం చారు. శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ (ఎస్కేయూ) మాజీ వైస్ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.కుసు మ కుమారి ప్రసంగిస్తూ రచయితలను అభినందించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి, సూళ్లూ రుపేట, శ్రీసిటీ ప్రాంతానికి చెందిన సాహిత్యాభిమానులు, పుస్తకప్రియులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి: కలెక్టర్

- ప్రతి ఒక్కరూ తడి చెత్త పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరించడానికి వచ్చే పారిశుధ్య కార్మికులకు అందించాలి

విశాలాంధ్ర-రేణిగుంట: జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో గ్రామ స్థాయి నుండి మండల, డివిజన్, మునిసిపల్ స్థాయి వరకూ ప్రతి ఒక్కరూ ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు అంకిత భావంతో భాగస్వాములు కావాలని అప్పుడే స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ తిరుపతి సాకారం అవుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పిలుపునిచ్చారు .ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కరకంబాడి గ్రామ పంచాయతీ తారక రామ నగర్ నందు సంబంధిత ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మూడో శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని అన్ని వర్గాల వారు అన్ని పంచాయతీలలో గ్రామాలలో మున్సిపా లిటీలలో ప్రభుత్వ కార్యాలయాలు తదితర విభాగాలలో అంకిత భావంతో పాల్గొని జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహిం చాలన్నారు. తడి చెత్త - పొడి చెత్త పై ప్రజలకు కలెక్టర్ అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ తమ ఇంటిలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త న తడి వేరు చేసి వారి ఇంటి వద్దకు వచ్చే పారిశుధ్య కార్మికులకు అందించాలని, అందుకొరకు బుట్టలు అందిస్తున్నామని, అందని వారికి త్వరలో అందిస్తామని అన్నారు. తప్పకుండా ఇలా చెత్తను వేరు చేసి వేర్వేరు బుట్టల్లో లేదా బ్యాగుల్లో వేసి చెత్త కలెక్షన్ కొరకు వచ్చే పారిశుధ్య కార్మికులకు అందించాలని కోరారు.తారకరామ నగర్ నందు సుమారు 3000 కుటుంబాల పైగా ఉన్నాయని, పరిశుభ్రత స్వచ్ఛత ఉండేలా గ్రామాన్ని ఉంచుకోవాలని పేర్కొన్నారు. చెత్త నుండి సంపద సృష్టిపై సదరు సంపద కేంద్రం నందు వర్మీ కంపోస్టు తయారీ, పొడి చెత్త సంబంధించి ప్లాస్టిక్ బాటిల్స్, కవర్లు ను మెషీన్ నందు క్రష్ చేసి వచ్చే వ్యర్థాల పొడి రీసైక్లింగ్, వాటి వినియోగం రోడ్ల నిర్మాణాల్లో వాడతారని మహిళలకు అవగాహన కల్పించారు.పారిశుధ్యంలో నిమగ్నమై పరిశుభ్ర వాతావరణాన్ని కల్పిస్తున్న పారిశుధ్య కార్మికులు గ్రీన్ అంబాసిడర్లకు కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారిని సుశీల దేవితో కలిసి కిట్లను పంపిణీ చేసి, శాలువా కప్పి సముచితంగా సత్కరించి వారి సేవలు ఎనలేనివని కొనియాడారు.ఈ సందర్భంగా అందరితో కలెక్టర్ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ శానిటేషన్ అండ్ ట్రైనింగ్ శిరీష, డివిజనల్ పంచాయతీ అధికారి ప్రభు రెడ్డి, రేణిగుంట తాసిల్దార్ సురేష్, గ్రామ సర్పంచ్ ఈశ్వరమ్మ పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

సుందరీకరణ పనులు వేగిరం

అందాలు సంతరించుకోనున్న రహదారులు - శ్రీకాళహస్తిలో మారుతున్న రోడ్ల రూపురేఖలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ఇన్నాళ్లు కుంటిపడిన అభివృద్ధి పరుగులు తీస్తోంది. ప్రధానంగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులకు, యాత్రికులకు అహ్లాదకర మార్గం ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో సుందరీకరణ పనులు వేగంగా సాగుతున్నాయి. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు కొత్త అందాలు సంతరించుకుని రహదారుల రూపురేఖలు మారనున్నాయి. శ్రీకాళహస్తి పట్టణంలోని ఏపీసీడ్స్ బైపాస్ అర్చి నుంచి రామసేతు వంతెన సమీపం పంచాయతీరాజ్ అతిథిగృహం వరకు పచ్చదనం ఉట్టిపడేలా డివైడర్ల పనులు చేపట్టారు. ఇది వరకు మొక్కలు పెంచే అవకాశం లేకుండా ఏర్పాటైన డివైడర్లను తొలగించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా తొలగించిన ఆ స్థానంలో నూతన డివైడర్లను ఏర్పాటు చేశారు. ఈ డివైడర్ల మధ్యలో మొక్కలు పెంచడం ద్వారా పచ్చదనం ఉట్టిపడేలా పనులు చేయాలని సంకల్పించిన పనులు దాదాపుగా పూర్తికావచ్చాయి. ఇక ఆ డివైడర్లు రంగులద్దుకుని మొక్కలు నాటే పనులు సాగాల్సి ఉంది. మొక్కల పెంపకం ద్వారా రహదారి వెంట పచ్చదనం కనువిందు చేయనుంది. అహ్లాదభరిత అందాల నడుమ బైపాస్ నుంచి పట్టణంలోకి ప్రవేశించే వారికి సుందరీకరణ అకర్షనీయం కానుంది. అంతేకాదు.. రాజగోపురం నుంచి దిగువ సన్నిధివీధి, సన్నిధివీధి మార్గంలోనూ సుందరీకరణ పనులు చేపట్టారు. ఆలయ నాలుగోవ గేటు వరకు సాగుతున్న పనులు కూడా దాదాపుగా పూర్తికావచ్చాయి. ఇక్కడ కూడా రోడ్డు మధ్యలో డివైడర్లను ఏర్పాటు చేశారు. ఈ డివైడర్ల మధ్య మొక్కల పెంపకం ద్వారా పచ్చదనంతో అహ్లాదరక వాతావరణం నెలకొల్పడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. రోడ్డు విస్తరణ పనులు పూర్త య్యాయి. ఇలా పట్టణం నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయం వరకు చేపట్టిన సుందరీకరణతో అటు ప్రజలకు ఇటు భక్తజనులకు ఉట్టిపడే పచ్చదనం నడుమ ప్రయాణం ఆహ్లాదభరితం కానుంది. ఈ మహాశి వరాత్రి బ్రహ్మోత్సవాలకు ఈ పనులన్నీ పూర్తి చేసుకుని కనువిందు చేయనుంది. మొత్తం మీద ఈ సుందరీకరణ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కృషి ఫలితమే. నిత్యం పర్యవేక్షణ చేసి ఒక పక్క దేవస్థానం మరో పక్క మున్సిపల్, పోలీసు శాఖ అధికారులతో సమీక్షలు జరిపారు. రోడ్డు ముందుకు వచ్చిన దుకాణాల అక్రమణ లను వెంటనే తొలగించే అధికారం ఉన్నా నేరుగా ప్రజలను కలిసి అభివృద్ధికి సహకరించాలని విన్నవించారు. ఫలితంగా స్వచ్ఛంధంగా దుకాణదారులు ఎమ్మెల్యే విన్నపానికి స్పందించి అడ్డులు తొలగించా రు. ఇలా అందరి సహకారంతో ముందుకు వెళ్లి ఇదివరకటి ఇరకు రోడ్లతో తలెత్తిన ట్రాఫిక్ సమస్య జఠిలం కాకుండా రోడ్లను విస్తరించ డంతోపాటు సుందరీకరణ ద్వారా పచ్చదనాన్ని ఉట్టిపడేలా చేస్తున్నా రు. సుందరీకరణ పనులు చేయడమే కాదు పర్యవేక్షణ ద్వారా పరిం౯క్షించి ఈ ఆహ్లాద వాతావరణం ఎల్లప్పుడూ పచ్చదనం మనసులను అకర్షించేలాఉంచడానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్

కలెక్టరేట్ కార్యాలయ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించిన డిప్యూటీ స్పెషల్ కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : శనివారం ఉదయం కలెక్టరేట్ ఆవరణం నందు ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం తిరుపతి కలెక్టరేట్ ఆవరణలో కలెక్టర్ కార్యాలయం సిబ్బంది చేత రానున్న కాలంలో ప్రమాదకరమైన పదార్థాలు పెయింట్స్ మరియు ద్రావకాలు మోటర్ ఆయిలు, పాదరసం కలిగిన వ్యర్థాలు, పురుగు మందులు, కలుపు సంహారకాలు, ఎలక్ట్రానిక్స్ కంప్యూటర్లు టెలివిజన్ మొబైల్ ఫోన్, రిఫ్రిజిరేటర్ ల భాగాలు, బ్యాటరీలు, మందు గుండు సామాగ్రి, కారు బ్యాటరీలు తదితరాలు ప్రమాదకరమైన వ్యర్థాలుగా ఎరుపు రంగు బుట్టలలో వేయాల్సి ఉంటుంది అని తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ దేవేందర్ రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో భారతి, సిపిఓ, డాక్టర్ బాలకృష్ణ నాయక్, డిడి సోషల్ వెల్ఫేర్, ఏడి ల్యాండ్ అండ్ సర్వే, ఇతర శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి, నాయుడుపేట, పిచ్చాటూరు, నాగలాపురం, నగరి, డక్కిలి, సదుం,
పూతలపట్టు, ఐరాల, తవణంపల్లి, యాదమరి, బైరెడ్డిపల్లె, శాంతిపురం,
గుడుపల్లె, చిత్తూరు రూరల్, పాలసముద్రం
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 94909 52134